## నీలం మధు నామినేషన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



4 లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 21 ఏప్రిల్, 2024 | పేజీలు : 04


## జనగామలో వర్ష బీభత్సం

### తడిసి ముద్దై వరి ధాన్యం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ జిల్లాలో వర్షం బీభత్సాన్ని సృష్టించింది. గాలి దుమారంతో వర్షం కురవడంతో వరి ధాన్యం తడిసి ముద్దైంది. కళ్లాల్లోని ధాన్యం సైతం తడవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. స్టేషన్‌ఘనపూర్, జఫర్‌గడ్, నర్మెట, తరిగొప్పుల మండలాల్లో వర్షం కురిసింది. నర్మెటలో 5 సెంటీ మీటర్లు, జఫర్‌గడ్‌లో 4.5, స్టేషన్‌ఘనపూర్‌లో 4, తరిగొప్పులలో రెండు సెంటీ మీటర్ల వర్షం కురిసింది. వర్షానికి ముందు గాలి దుమారం రావడంతో పలు చోట్ల మామిడి తోటల్లోని కాయలు రాలిపోయాయి. వరి చేల్లు నేలకు ఒరగా కల్లాల్లోన్ని ధాన్యం తడిసి ముద్దైంది. కాగా నష్టంపై అధికారులు ఆరా తీశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసిన ధాన్యం రైతులకు టార్పాలిన్ కవర్స్ ఇవ్వాలని ఆదేశించారు. వాతావరణం చల్లగా ఉండడంతో రైతులు బెంబెలెత్తుతున్నారు. ఆదివారం వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రైతులు ఏం జరుగుతుందో అని వనికిపోతున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్

### కండువా కప్పి ఆహ్వానించిన ఎంఎల్ఏ యశస్విని రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గూడేల్లి శ్రీలతశ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి శనివారం తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంగునూరి అశోక్, సరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి,బద్దం పులిందర్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్, మంగులాల్ గ్రామ సోషల్ మీడియా రవి పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన ప్రైవేటు ట్రావెల్ బస్సు

### తండ్రీకొడుకులు అక్కడికక్కడే మృతి

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మహబాదు జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామ శివారులో ఓ ప్రయివేటు ట్రావెల్ బస్సు పల్సర్ బైక్‌ను ఢీకొట్టగా తండ్రి, కొడుకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబాదు జిల్లా చిన్నగూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామానికి చెందిన తండ్రి, కొడుకులు జక్కుల హరీష్ (35), జక్కుల తేజ (5) ఇద్దరు కలిసి పల్సర్ బైక్‌పై తొర్రూరు నుండి దంతాలపల్లి వైపు వెళ్తుండగా మాటేడు శివారు ఉదయ పూర్వక హోటల్ సమీపంలో ప్రయివేటు ట్రావెల్ బస్సు ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో తండ్రి కొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృత దేహాలను మహబాదు ఏరియా ఆసుపత్రి మార్చ్యూరీకి తరలించినట్లు ఎస్ఐ జగదీష్ తెలిపారు.





## అమరుడు మావోయిస్టు నేత సుధాకర్ తల్లికి పరామర్శ



### వృద్ధురాలకు ధైర్యనిచ్చిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/చిట్యాల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని చల్లగరిగ గ్రామానికి చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్ రావు గత 25 సంవత్సరాల క్రితం అజ్ఞాత మావోయిస్టు పార్టీలో చేరి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసి గత ఐదు రోజుల క్రితం చత్తీస్గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా చోటే భేటీయా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గల దండకారణ్యంలో కేంద్ర బలగాలకు నక్సలైట్లకు జరిగిన ఎదురుకాల్పుల్లో అమరవీరులైన సిరిపల్లి సుధాకర్ అలియాస్ శంకర్రావు సతీమణి సుమన అలియాస్ రజిత ను శంకర్రావు స్వ గ్రామమైన చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామంలో శుక్రవారం మావోయిస్టు సిరిపల్లి దంపతుల అంతక్రియలు జరగగా శనివారం భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు చల్లగరిగకు చేరుకొని మృతిచెందిన మావోయిస్టు సుధాకర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అడవిలోకి పోయి మరణించడం చాలా బాధాకరమని అమరవీరుని తల్లి రాజ పోచమ్మను పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎంఎల్ఏ ఆవృద్ధ తల్లికి ధైర్యాన్ని నింపారు. ఎంఎల్ఏ వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్,ఆర్ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు తడుక కుమార్, గడ్డం కొమురయ్య, కామిడీ రత్నాకర్ రెడ్డి, బండి రాజు, రవీందర్ రెడ్డి, డాక్టర్ మెరుగు సంపత్, పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి

### ఎస్ఐ వీరభద్రం రావు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎస్ఐ వీరభద్రం రావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యాన్ని గాని డబ్బులు గాని వాహనాలలో తరలించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల ఫోరమ్ ఎన్నిక



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పంచాయితీ కార్యదర్శుల మండల ఫోరమ్ ఎన్నిక శనివారం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నాగంపల్లి వీరేశం అధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఫోరమ్ ఎన్నికను చేపట్టారు. అధ్యక్షుడు జంగం పూర్ణచందర్ ఏకగ్రీవంగా ఎన్నికకాగా ఉపాధ్యక్షుడు కె.సదానందం, ప్రధాన కార్యదర్శి బి.సురేందర్, కోశాధికారి ఎస్.సరిత, గౌరవ అధ్యక్షుడు బి. వెంకటేష్, ప్రచార కార్యదర్శి పి.అనంతరెడ్డి, సహాయ కార్యదర్శి పి.రాజేంద్రప్రసాద్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు జి.మధు, ఆర్.భాస్కర్, సిహెచ్ వినయ్ కిరణ్, వి.ధర్మేందర్, ఎస్.రోహిత్, ఎం.వీరన్న నాయక్, డి.సంపత్, జి.రాజు, శ్రీనివాస్, అనిల్ నాయక్, జి.వేణుగోపాల్, సందీప్‌లు ఎన్నికైయ్యారు.

## మోత్కుపల్లికి కెయు విద్యార్థుల పరామర్శ



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులును కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులు శనివారం పరామర్శించారు. మాదిగ జాతి కోసం కనీసం ఒక ఎంపి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనారోగ్యానికి గురైన మోత్కుపల్లి నర్సింహులు వారు కలిశారు. కలిసిన వారిలో మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గనిపాక ప్రదీప్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కేతపాక ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే ఎంసిపిఐ(యూ) అభ్యర్థిని ఆదరించాలి




**ప్రజాపక్షం/వరంగల్ :** నీతి నిజాయితీ విలువలతో ప్రజల పక్షాన నికరంగా పోరాడే ఎంసిపిఐ(యూ) బలపరిచే పార్లమెంట్ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం రాష్ట్ర కమిటి సభ్యులు నీల రవీందర్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈసందర్భంగా ఆయన ముఖ్యఅతిథి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ప్రజా సమస్యలు గాలికి వదిలి రాజకీయ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, ఓట్లు, సీట్లు అధికారమే లక్ష్యంగా ప్రజలను హామీలతో మభ్యపెడుతూ పబ్బ గడుపుకుంటున్నారని, రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చి మతం పేరుతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ప్రశ్నించే శక్తులను, పోరాడే వారిని అణిచివేస్తూ, బూర్జువా, భూస్వామ్య మతోన్మాద పాలకులు పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కష్టజీవుల కోసం బహుజన రాజ్యాధికారం కోసం ఎర్ర జెండాపట్టుకోని పోరాడే ఎంసిపిఐ(యూ) అభ్యర్థులను గెలిపించి, ప్రజల గొంతుకగా నిలపాలని ఆదిశలో కార్యకర్తలు పాటుపాడాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి క్రామేడ్ మాస్ సావిత్రికి పార్టీ బీఫాం అందించారు. ఈకార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మాస్ సావిత్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, గోనె కుమారస్వామి, వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, నాయకులు మందరవి, కుసుంబ బాబురావు, కంచ వెంకన్న, నాగెల్లి కొమురయ్య, గుండెబోయిన చంద్రయ్య, గడ్డం నాగార్జున, కర్ర రాజీరెడ్డి, సుంచు జగదీశ్వర్, ఐతమ్ నాగేష్, ఎగని మల్లికార్జున్, పరికల కిషన్, హిందు, పరిమళ గోవర్ధన్, రాజు, ప్రేమలత, ఐలయ్య, నలివెల రవి, మంద భద్రయ్య, నర్సయ్య, దామెర రమేష్ పాల్గొన్నారు.

## 24నుంచి అక్కన్నపేటలో బొడ్రాయి,దుర్గమ్మ ప్రతిష్టోత్సవాలు

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/అక్కన్నపేట :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో ఈ నెల 24 నుంచి 29 వరకు బొడ్రాయి,దుర్గమ్మ ప్రతిష్టోత్సవ కార్యక్రమాన్నీ ఘనంగా నిర్వహిస్తున్నట్లు తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ రెడ్డి,ఎంపిటిసి పెసరు సాంబరాజు తెలిపారు.శనివారం మండల కేంద్రంలో కుల సంఘాల నాయకులు, గ్రామస్థులతో కలిసి దేవతామూర్తుల ప్రతిష్టోత్సవ ఆహ్వాన కరపత్రాన్నీ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 24 నుంచి 29 వరకు బొడ్రాయి, దుర్గమ్మ ప్రతిష్టోత్సవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బుధవారం గణపతి పూజ, పుణ్య వచనం, మంటపారాధనతో పునఃప్రతిష్ట ప్రారంభమవుతుందని చెప్పారు. గురువారం మంటప పూజ, అగ్ని ప్రతిష్టాపన. చండీహోమం, బొడ్రాయి ఊరేగింపు, జలాధివాసం, శయ్యాధివాసం శుక్రవారం విగ్రహ ప్రతిష్ట, పోచమ్మ, బొడ్రాయి బోనాలు, శనివారం దుర్గమ్మ బోనాల సమర్పణ, ఆదివారం విందు, సోమవారం ఆడపడుచులకు వస్త్రాలు, బియ్యం వితరణ కార్యక్రమాలతో ముగుస్తుందని వివరించారు. ఈ వేడుకలో పాల్గొనాలని కోరుతూ ఉత్సవ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి హాజరవుతారని, ఉత్సవ కార్యక్రమంలో గ్రామస్థులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల పెద్దమనుషులు, ఉత్సవ కమిటి భాద్యులు మిట్టపెల్లి మొండయ్య, కాశబోయిన సమ్మయ్య, జాగీరు రవీందర్, చింతల మల్లారెడ్డి, కాశబోయిన ఎల్లయ్య, తాళ్లపల్లి మల్లేషం, పీరెళ్ల లింగమూర్తి, లింగాల శాంతయ్య, లింగాల బిక్షపతి, సత్యనారాయణ, చెరుకు సంపత్, బాలరాజు, నక్క రాజు, సంపత్, కుమారస్వామి, నారదాసు ఈశ్వర్, భాస్కర్,అరుణాచారి తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల ముసుగులో ఫీజుల మోత

### ఇంటర్నేషనల్ స్కూల్ పేర్లతో విద్యార్థులకు మోసం చేస్తున్న యాజమాన్యాలు

**ప్రజాపక్షం/వరంగల్ :** పర్మిషన్స్ లేకపోయిన అడ్మిషన్ నిర్వహించడం నిబంధనలకు విరుద్ధం అడ్మిషన్లు ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ తమ్మెర భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని శరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంకా విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ప్రైవేట్ కార్పోరేట్ స్కూల్స్ 202425 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని అన్నారు. కొన్ని స్కూల్స్‌లో అప్పుడే అడ్మిషన్ పూర్తయినట్టు ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చెప్పడం బాధకరమన్నారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజులు కొంత తక్కువగానే ఉండగా మిగిలిన ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలో మాత్రం ఫీజుల పేరుతో




వసూలు దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ కార్పోరేట్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో పుట్టగొడుగుల పుట్టకొస్తున్నా ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలో ప్రభుత్వాధికారులు గాని దంద వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. విద్యను సంతలో సరుకుగా మార్చేశాయి, అడ్మిషన్ల తీసుకోవాలంటే డోనేషన్ల కట్టి బుక్ చేసుకోవాలని, యూనిఫాం, ఐఐటి పౌండేషన్, అంటూ పలురకాలు బ్రోచర్స్‌లలో వేసి అడ్డగోలుగా ప్రజల వద్ద ఫీజులు వసూలుచేస్తున్న ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రైవేట్, కార్పోరేట్, ఇంటర్నేషనల్ యాజమాన్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## దేశానికి మోదీ... కరీంనగర్‌కి బండి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.... దేశం కోసం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బిజెపి నిరంతరం కృషి చేస్తుందని అందుకే దేశ ప్రజల మనసులో చిరస్థాయిగా నేడు భారతీయ జనతా పార్టీ నిలిచిపోయిందని , ఇప్పుడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, దేశంలో మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని కరీంనగర్ లో రెండవ సారి బండి సంజయ్ ని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ అవకాశాన్ని కార్యకర్తలు సద్వినియోగం చేసుకొని కష్టపడి ఇంటింటి ప్రచారం చేసి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కమలాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో ఓట్లు సాధించి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలం ఇంచార్జీ కానుకుంట్ల రంజీత్ కుమార్, ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, జనగాని కుమారస్వామి, బండి సంపత్ కుమార్, కార్యదర్శి తుమ్మల నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కనుకుంట్ల అరవింద్, మంద కుమార్, రమేష్, పాప కుమారస్వామి, నరిగే ఓదెలు, బోయిన సుభాష్, బుర కరుణాకర్, నదునూరి సదానందం, జొన్న రమేష్, మాట్ల కళ్యాణ్, మాట్ల రామస్వామి, ఉదయ్, మటం మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో శనివారం కురిసిన అకాల వర్షం కారణంగా రైతులు పండించిన ధాన్యం తడిసిపోయింది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం చేతికి వచ్చే సమయంలో వర్షం కారణంగా తడిసి ముద్దవ్వడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఇన్ని రోజులు కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షం వల్ల దెబ్బతిందని, ఐకెపి యాజమాన్యం తడిసిన ధాన్యాన్ని సైతం ఎటువంటి తరుగు లేకుండా మొత్తం ధాన్యాన్ని కొనాలని, వర్షం వల్ల ఎక్కువ దిగుబడి వచ్చే పంట కొంత నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

## బైండోవర్ ఉల్లంఘించినందుకు మహిళ అరెస్ట్...

**ప్రజాపక్షం/కొడకండ్ల :** బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పాలకుర్తి ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ బి సంతోష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రామన్నగూడెం వాలుతండాకు చెందిన కున్సోత్ సరిత అనే మహిళ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నాటుసారా అమ్ముతూ పట్టుబడడంతో తహశిల్దార్ పర్యవేక్షణలో నిందితురాలు సరితను అరెస్టుచేసిన అనంతరం నర్సంపేటలోని మహిళా జైలులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎవరు కూడా నాటుసారా తయారీ, అమ్మకాలు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని సంతోష్‌రెడ్డి హెచ్చరించారు.

## శ్రీవిద్య పాఠశాల నుండి 23 మంది గురుకులకు ఎంపిక



**ప్రజాపక్షం/పాపన్నపేట :** తెలంగాణ ప్రభుత్వం గురుకులాల అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించగా మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాల నుంచి 23 మంది విద్యార్థులు ప్రవేశ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించి గురుకులాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ సుమన్, నిఠలాక్షప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వేరువేరు సంక్షేమ పాఠశాలలో ప్రవేశాల కోసం టీఎస్ సెట్ నోటిఫికేషన్ ద్వారా ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష నిర్వహించగా శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం ఫలితాలను విడుదల చేసింది. ఈ ప్రవేశ పరీక్షలు శ్రీవిద్య పాఠశాల నుండి 26 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 23 మంది మొదటి లిస్టులోనే ఎంపిక కావడంతో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు అనురాధరెడ్డి, వసుంధర, విలాస్, షీలా, కుబేర్, విజయలు వారికి ఎంపిక సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## మహబూబాబాద్ జనజాతర సభ విజయవంతం

### వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్‌రావు



**ప్రజాపక్షం/నర్సంపేట :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన జనజాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళపల్లి రవీందర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట శాసన సభ్యుల ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు హాజరై జన జాతర సభను విజయవంతం చేశారని, సభ విజయవంతం చేయడంతో తమ వంతు పాత్రపోషించిన నర్సంపేట నియోకజవర్గం, మండల , గ్రామ నాయకులకు, మహిళ, సోదరిమణులకు, యూత్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరూరి రమేశ్ ప్రచార జోరు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వరంగల్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ జోరు పెంచారు. టికెట్ ప్రకటించిన నాటి నుంచి పార్లమెంటు నియోజకవర్గంలో ప్రతీ ఊరు.. వాడ ఇప్పటి వరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు చుట్టేశారు. దాదాపు ప్రతీ నియోజకవర్గంలో బూత్ కమిటీలు, ఓటింగ్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఆరూరి రమేశ్‌కు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఎర్రటి ఎండను.. జోరు వాన సైతం లెక్కచేయకుండా ఆరూరి రమేశ్ ప్రచారం సాగించడంతో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారు. వరంగల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని సిద్ధాపూర్



బీజేపీ గ్రామాధ్యక్షుడు దూలం సురేష్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని సిద్ధాపూర్‌లో ఆరూరి రమేశ్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ముచ్చటగా మూడోసారి మోడీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు.

### ఆరూరి రమేశ్ సమక్షంలో బిజెపిలోకి

గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్‌లోని కొండపర్తి గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్షన్, మాజీ ఉపసర్పంచ్ పిట్టల శ్యామ్ వీరితోపాటు 50 మందికి పైగా బీఆర్ఎస్ నుంచి బీజేపీలో ఆరూరి రమేశ్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డుసభ్యులు శేఖర్, పరశురాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్, గౌడ సంఘం నాయకుడు రమేశ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు రవీందర్, రజక సంఘం అధ్యక్షుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంబాల చందు గౌడ్ తో పాటు మరికొందరు ఆ గ్రామ వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాగా, వారందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరినవారు వీరే :**
గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంబాల చందు గౌడ్, తాజా మాజీ వార్డు మెంబర్లు గాజర్ల పురుషోత్తం, కోడూరి శ్రీనివాస్, గట్టు రవి, బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు కాశెట్టి వరదరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజర్ల రామదాసు, అంబాల కుమార స్వామి, గాజర్ల వెంకటేష్ తో పాటు మరో 50 మంది చేరారు. ఈ చేరికల కార్యక్ర మంలో ఎమ్మెల్యే వెంట సుల్తాన్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తో పాటు ముఖ్య నేతలు కూడా ఉన్నారు.

## పెళ్లి కుమార్తెకు చామల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ మండలం ఎర్రగొల్ల పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ చందర్ కుమార్తె సంధ్య పెళ్లి సందర్భంగా శనివారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరన్‌కమార్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. చామల పంపిణీ ఆర్థిక సహాయాన్ని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి ద్వారా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి నాయకులు ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు కార్తీక్, ధీరజ్, శ్రీకాంత్, ప్రదీప్‌నాయక్, రవీందర్, ఈర్ణ భూక్య, పొన్యా కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

## చామలను భారీ మెజార్టీతో గెలిపించాలి

### డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జనగామలో మండల ముఖ్యనాయకుల, కమిటీ సభ్యుల సమావేశంలో మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చామల కిరన్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యడర్ అంతా కలిసి పనిచేయాలన్నారు. ప్రతి గ్రామ స్థాయిలో ప్రచారం నిర్వయిచండంతో పాటు బూత్ స్థాయిలో ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటు అడగాలన్నారు. చామల కిరన్‌కుమార్‌రెడ్డి గెలుపు పార్టీకి ఎంతో ముఖ్యమని, అందరు కష్టపడితే గెలుపు ఖాయమన్నారు. భువనగిరిలో కాంగ్రెస్, బిజెపి మధ్యనే పోటీ ఉందని, బిఆర్ఎస్ పోటీలో లేదన్నారు. మండల కమిటీలు, నాయకులు పూర్తి స్థాయిలో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. జనగామ అసెంబ్లీ కోఆర్డినేటర్ భవానిరెడ్డి, చౌటుప్పల్ ఎంపిపి వెంకటరెడ్డిలు పాల్గొని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి వివరించారు. కార్యక్రమంలో జనగామ మండల మాజీ ఎంపిపి ధర్మ గోవర్ధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాజె అనిల్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర, పిఎసిఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, సీనిరయర్ నాయకులు సర్వల నర్సింగరావు, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, దూడల సిద్దయ్య, గణిపాక మహేందర్, కాముని జయ, కాయితాపురం మహేందర్‌రెడ్డి, అంబాల అంజనేయులు, గొలుసుగ దుర్గేష్, సంకటి యాదగిరి, శివరాత్రి కుమార్, కిష్టయ్య, బండ వెంకటేశ్, తాండ్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జనజాతర జిల్లా సదస్సు



**ప్రజాపక్షం/జనగామ రూరల్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 27న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్థాయి జన జాతర సదస్సు జరగనుందని సామాజిక సంఘాల ఐక్య వేదిక నాయకులు సాంబరాజు యాదగిరి, రాష్ట్ర నాయకులు ఎండి అబ్బాస్ అన్నారు. శనివారం జనగామలో జనజాతర సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు, అనగారిన వర్గాలపై దాడులు పెరిగాయన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే కుట్రకు బిజెపి పూనుకుందని, దీని వలన పెద్ద ప్రమాదం జరగుతుందన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలను ప్రజలకు చెప్పాలనే ఉద్దేశ్యంతో జనగామ జిల్లాలో జనజాతర సదస్సు నిర్వయించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొట్ల శేఖర్, బాల్నె వెంకటమల్లయ్య, ఎండి హాజార్, అజ్మీరా సురేష్, సాదం రమేష్, మునిగెల రమేష్, ఎదునూరి మదార్, ఇర్రి ఆహాల్య, తూటి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలం జయరాం తండా (S) గ్రామ పంచాయతీ పరిధిలోని దరియా తండా లో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్ కుమారుడు సూర్య ప్రియాంక విహవ రిసెప్షన్ లో శనివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి జీనుగు అనిమి రెడ్డి, మాజీ సర్పంచ్ భూక్యా జగన్ నాయక్, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి :** వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మెట్టు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా వారు హాజరై మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌కు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 22న సుధీర్‌కుమార్ నామినేషన్‌కు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీటీసీ పి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, మండల పార్టీ కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు కడుదుల కరుణాకర్ రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, గాదెపాక శ్రీను, గర్వందుల మల్లేష్, రవి వర్మ, కొండయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/జఫర్గడ్ :** జఫర్గడ్ వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల యొక్క పని చేయాలని మాజీ మార్కెట్ చైర్మన్‌లు అన్నాం బ్రహ్మారెడ్డి అన్న బోయిన బిక్షపతి మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య అన్నారు. శాసన సభ్యులు కడియం శ్రీహరి నియోజకవర్గ ఇంచార్జ్ ఇందిర ఆదేశానుసరం ఆయా గ్రామాల బూత్ కమిటీ తమ్మడపల్లి జిసూరారం షాపెల్లిహిమ్మత్, నగర్తిమ్మాపూర్, జఫర్గడ్, వెంకటాపురం, గ్రామాలల్లో బూత్ కమిటీలను ఎంపిక చేసిన మండల సమన్వయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ఎంపీ అభ్యర్థి కడియం కావ్య అత్యధిక మెజారిటీ తో గెలిపించి మండలం నుండి భారీ మెజార్టీ తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు.

## సంఘమిత్ర కళాశాలలో మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 10 గంటల నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో జెన్ ప్యాక్ట్ కంపెనీ లో 250 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు, 2020 నుండి 2024 వరకు డిగ్రీ, పిజి, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు.



ఈ జాబ్ మేళాకు హాజరగు అభ్యర్థులు తమ వెంట రెస్యూమ్, స్మార్ట్ ఫోన్, హెడ్ సెట్ తీసుకురావాలని పేర్కొన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు వరంగల్ హైదరాబాద్ ప్రాంతాలలో పనిచేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రాయపర్తి :** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మచ్చ కుమారస్వామి కుమారుడు మచ్చ రాజు (21) ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో మునిగి చనిపోయాడు. విషయం తెలుసుకున్న 199697 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బాల్య మిత్రులు శనివారం మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వంగ అమరేందర్, ఎండి అక్బర్, ఎండి హుస్సేన్, ముద్రబోయిన సుధాకర్, జి.సంతోష్, గట్టుమల్లు, రాధాకృష్ణ, ఐత లక్ష్మణ్, లేతాకుల శ్రీనివాస్ రెడ్డి, సిరికొండ రాజిరెడ్డి, జే మధు పాల్గొన్నారు.

## చెక్‌పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిపి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జనగామ నియోజకవర్గ పరిధిలోని బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్, కొన్నె క్రాస్ రోడ్డు వద్ద గల స్టాటిక్ సర్వేలేన్స్ టీం చెక్‌పోస్ట్‌ను శనివారం డీసీపీ సీతారాం, జనగామ ఏసీపీ అంకిత్‌లు ఆకస్మిక తనిఖీలు చేశారు. విధులలో ఉన్న సిబ్బంది, బీఎస్ఎఫ్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన తనిఖీలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. సీసీ కెమెరాల తీరును ఎప్పటికపుడు పర్యవేక్షించాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తిస్తే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు. అంతకు ముందు వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/రేగోడు :** మండలం మర్పల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ మందిరం పునర్నిర్మాణంలో భాగంగా విగ్రహాలకు ప్రత్యేక పూజలు శనివారం సాయంత్రం మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఆదివారం దేవత విగ్రహాలకు ప్రత్యేక పూజలు గజ స్తంభం ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశం అభివృద్ధి



**ప్రజాపక్షం/టేక్మాల్ :** బిజెపి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని టెక్మాల్ మండల బిజెపి పార్టీ అద్యక్షుడు డాకప్పగారి నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని హసన్ మహ్మద్ పల్లి, కడీల బాయి తాండా, హసన్ మహ్మద్ పల్లి తాండా, రోడ్ తాండాలలో లాభార్తి సంపర్క్ అభియాన్ మరియు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారులను కలిసి వాటి వల్ల కలుగుతున్న ఉపయోగాలను వివరించడం ముమ్ముందు రాబోయే పథకాల గురించి వివరించడం జరిగింది. ప్రతి ఇంటికి తిరిగి స్టిక్కర్లు అంటించి పాంప్లెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, యువ మోర్చా అధ్యక్షులు పవన్ పట్టణ అధ్యక్షులు దొడ్ల నాగరాజు, మహేష్, సికిందర్ పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు ఇవ్వండి



**ప్రజాపక్షం/కొహెడ :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి ధర్మ సాగర్‌పల్లి ఎంపీటీసీ పెండింగ్ బిల్లులపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రూ.2లక్షల సిసి రోడ్లు, కొహెడలో రూ.1.50 లక్షల సిసి రోడ్ల పనులు చేయగా 1,30,696 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారని, సదరు చెక్కును హుస్నాబాద్ ఎస్‌టిఓ కార్యాలయానికి తీసుకెళ్తే బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన పనులను చెక్కులు రిజెక్ట్ చేస్తున్నారని, కొత్త నిబంధనలు వచ్చాకే డబ్బులు రీలీజ్ అవుతాయని అధికారులు చెబుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గతంలో చేసిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టిలో చేరారు. కాంగ్రెస్ పార్టిలో చేరిన నాయకులలో పోచంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పులిగిల్ల కనకయ్య, కర్రె ప్రశాంత్, తేలుకంటి సాయి ప్రదీప్, కత్తుల భాస్కర్, బొమ్మెన అజయ్, బావండ్లపల్లి సంజయ్, తరుణ్, గంధమల్ల నాగరాజు, మంగళంపల్లి అనిల్, పోచంపల్లి శ్రీను, తదితరులు కాంగ్రెస్ పార్టిలో చేరారు. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి వారిని కండువా కపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుదు నూకల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, అల్వాల రమేష్, దేవరకొండ రమేష్, కంటెం కరుణాకర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు నామినేషన్‌కు భారిగా కాంగ్రెస్ శ్రేణులు

### నర్సాపూర్‌లో మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ వేస్తున్న సందర్భంలో ఈ నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతుండడంతో శనివారం నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి దేవాదాయ, అటవీశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండ సురేఖ సైతం తన కాన్వాయ్ తో నర్సాపూర్ మీదుగా మెదక్ వెళ్తున్నారు. ఈ క్రమంలోనే నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల మహిళ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సుజాత తో పాటు నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మంత్రి కొండ సురేఖకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కొండ సురేఖతో పాటు నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు వారి వారికి కేటాయించిన వాహనాల్లో భారీగా మెదక్ పట్టణానికి తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల



మల్లేశం, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, పులిమామిడి నవీన్ గుప్తా, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, మణిదీప్ శ్రీనివాస్ గౌడ్, హబీబ్ ఖాన్, రిజ్వాన్ ఆంజనేయులు గౌడ్, పల్లె జయశ్రీ, హంసి బాయ్, సురభి వినోద, గుర్రాల అశోక్, చిలుముల నరసింహారెడ్డి, మేఘమాల కిషన్, రషీద్, సాగర్, షేక్ అలీ, దాడిగా నరేష్, రోజా రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

### ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్

**ప్రజాపక్షం/చిట్యాల :** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చిట్యాల మండలం జూకల్ గ్రామం నుండి చిట్యాల మండల కేంద్రం వరకు బిజెపి నాయకులు నిర్వహించిన బైక్ ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ, బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి గెలిపించాలని, చిట్యాల మండలంలో పేద ప్రజలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేయించే బాధ్యత చేపడతామని వర్ధన్నపేట నియోజకవర్గంను 10 సంవత్సరాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలబెట్టానని, భూపాలపల్లి ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ తీసువస్తాం. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలుపుతూ, నాపాక మరియు కోటంచ ఆలయాలను టూరిజం కింద అభివృద్ధి చేస్తామన్నారు. చిట్యాల



ప్రజలు ఆలోచించి బిజెపి కి ఓటు వేసి మెజార్టీ ఇస్తారని ఆశిస్తున్నామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదని మీ అమూల్యమైన ఓటు బీజేపీ కమలం పువ్వుకి వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిషిదర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మరావు, రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, హన్మకొండ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, గంటా రవి, పార్లమెంటరీ ప్రబారి మురళీధర్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ ప్రభుత్వ హమీలన్నీ డొల్లా
### బిజెపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్

**ప్రజాపక్షం / రేగొండ :** కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కేరాప్ అడ్రస్ అని వరంగల్ బిజెపి ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. శని వారం రేగొండ మండలం, గోరు కొత్తపల్లి మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన రుణమాఫి 100 రోజుల్లో అమలు చేస్తానని చెప్పి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. అట్లాగే రైతు బంధు ఎకరాకు 15 వేలు అని చెప్పి అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వస్తే వృద్దులకు 4వేలు ఫించన్ ఇస్తానని మాట తప్పిందని మండిపడ్డారు. మహలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు 2500 ఇస్తానని ఎందుకు ఇవ్వలేదని సూటిక ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం



ఇచ్చిన హమీలన్ని డొల్ల అని,నేను ఎంపిగా గెలిసిన వెంటనే రేగొండ మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తానని హమీ ఇచ్చారు.పాండవుల గుట్టను టూరిజం ద్వారా అభివృద్ధి చేస్తానని,మీరందరు నన్ను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిషీధర్ రెడ్డి,రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి సత్యపాల్ రెడ్డి,క్రమశిక్షణ కమిటి అధ్యక్షుడు దర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,రామ్‌చంద్రరెడ్డి ప్రసాద్, రవిందర్‌రెడ్డి పాల్గోన్నారు.

## రామమందిరానికి టెంటు, వంట సామాగ్రి బహుకరణ



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదాండ రామాలయమునకు తిమ్మంపేట గ్రామానికి చెందిన కి, శే, దంతనపల్లి మల్లయ్య కుమారులు లక్ష్మీనర్సయ్య (భద్ర) వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కలిసి దాదాపు లక్ష యాభై వేలు విలువగల టెంటు వంట సామాగ్రీ కోదండ రామాలయానికి శనివారం రోజున రామాలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ రామలయానికి టెంటు వంట సామాగ్రి బహుకరించిన దంతెనపల్లి భద్రయ్య వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆ సీతరాముడు చల్లగా చూడాలని, దేవుడి ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఏప్రిల్ 26న శ్రీ రామాలయం ప్రారంభించి ధ్వజస్తంభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండలంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి సురేందర్ బాబు, చిలకమర్రి లక్ష్మయ్య, చిలకమర్రి చినబాబు, శానం సత్యం, అల్లె నందమయ్య పల్నాటి సతీష్, మర్రి సతీష్, నరేందర్ పాల్గొన్నారు.

## మెదక్‌లో మూడవ రోజు తొమ్మిది నామినేషన్లు

### జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల 2024 నామినేషన్ ల పక్రియ లో భాగంగా మూడవ రోజు తొమ్మిది మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు గౌటి మల్లేష్, దుబాల శ్రీశైలం, సత్యనారాయణ గౌడ్, చిక్కులపల్లి నవీన్, ఏ నాగమణి, కొట్యూరు ప్రతాప్, గొంది భుజంగం, ఏలక్ష్మణ్, బండపల్లి శ్రీనివాస్ లు మెదక్ పార్లమెంటు స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థులు గా నామినేషన్లు దాఖలు చేశారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండల కేంద్రానికి చెందిన పెనుగొండ కిష్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూతను అందించారు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి హరీష్‌లు మాట్లాడుతూ పేద కుటుంబాలకు సహాయ, సహకారాలు అందించేందుకు ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారుడు పెనుగొండ రవి, ట్రస్ట్ ప్రతినిధులు వర్రె కుమారస్వామి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలం లోని కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల రాజు తండ్రీ, వంగాల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయకు, మండల పార్టీ అధ్యక్షుదు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి, గజ్జి వెంకన్న, జక్కుల సారంగం, ఆరూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.